క్లుప్తంగా

ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోండి

పీలేరు రూరల్ : ప్రమాదబీమాను సద్విని యోగం చేసుకోవాలని తిరుపతి తపాలా శాఖ ఎస్ఎస్‌పీ జె.ఎం. వసంత అన్నారు. గురువారం స్థానిక తపాలా శాఖ కార్యాలయంలో అధి కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 60 సం వత్సరాల వారికి ఏడాదికి రూ. 549 చెల్లిస్తే రూ. 10 లక్షలు, రూ. 749 చెల్లిస్తే రూ. 15 లక్షలు ప్రమాద బీమా పొంద వచ్చునని తెలిపారు. మహిళలకు సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుకన్య సంవృద్ధి యోజన, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున పథకాలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్ పెక్టర్ జి. వినోద్‌కుమార్, పోస్ట్ మాస్టర్ అబ్దుల్ సాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ

బి.కొత్తకోట: స్థానిక పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా రాజారెడ్డి శనివారం బాధ్యతలు చేప ట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సూర్యనారా యణ బదిలీ కావడంతో నంద్యాల జిల్లా నుం చి రాజారెడ్డిని ఇక్కడకు బదిలీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

తంబళ్లపల్లె: మండలంలో వాయిదా పడిన కన్నె మడుగు ఉన్నత పాఠశాల, ఎద్దులవారికోట ప్రాథమిక పాఠశాలల్లో శనివారం హెచ్ఎంల ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కన్నెమడుగు ఉన్నత పాఠశాల చైర్మ న్‌గా రెడ్డిశేఖర్, వైస్ చైర్మన్‌గా వనతి, ఎద్దులవా రికోట ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా మల్లికా ర్జున, వైస్ చైర్మన్‌గా సరోజమ్మలు ఎంపిక య్యారు. ఎస్.ఐ లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

కేబుల్ వైరు చోరీ

పెద్దతిప్పసముద్రం: మండలంలోని బూర్లపల్లె పంచాయతీ మండ్లవారిపల్లెకు చెందిన నియామ్ బాషా అనే రైతుకు చెందిన 60 మీటర్ల కేబుల్ వైరును శుక్రవారం రాత్రి దొం గలు అపహరించారు. దుండగులు వ్యవసాయ బోరు వద్దకు వచ్చి వైరును కత్తిరించుకుని వెళ్లి నట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

3,500 దరఖాస్తుల తిరస్కరణ

బి.కొత్తకోట: మండలంలో సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల జారీ కోసం ఎన్నికలకు ముందు చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అంద రికీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించి చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించి లబ్ధిదారుల సమగ్ర వివరా లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. అయితే కేవలం ఒక్క పేరు మాత్రమే నమోదు చేసి మిగతా వివరాలేవి నమోదు చేయలేదు. ఆధార్ నంబర్, ఏ కులం, దాన్ని నిర్ధారించే పత్రాలు, ఇంటి వివరాలు, చిరునామా ఇలా ఏ ఒక్క వివరం కూడా నమోదు చేయలేదు. దీనితో ఒకేసారి ఒక్క బి.కొత్తకోట మండలం లోనే 3,500 దరఖాస్తులను వీఆర్‌ఓలు తమ లాగిన్ నుంచి తిరస్కరణ చేశారు.

కన్నెమడుగు సర్పంచ్ శ్యామలమ్మ మృతికి నివాళి


డి.శ్యామలమ్మ (ఫైల్)

తంబళ్లపల్లె: మండలం లోని కన్నెమడుగు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచు మిత్రశేఖర్‌రెడ్డి సతీ మణి ప్రస్తుత సర్పం చు డి.శ్యామలమ్మ (70) అనారోగ్యంతో శని వారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈమె మూడు నెలల క్రితం అనారోగ్యంతో బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెం దింది. ఆమె పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృ షి చేశారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చారు. మండలంలో ఆదర్శ గ్రామ పంచాయ తీగా పేరు తెచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఎ.వి.లక్ష్మీదేవమ్మ మృతదేహాన్ని సం దర్శించి నివాళులు అర్పించారు.

గెవితిమ్మరాయస్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం: మండలంలోని దిన్నిపల్లె గెవితి మ్మరాయస్వామి ఆలయంలో రెండో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్‌బట్టర్ ఆధ్వర్యంలో అనిల్, రమేష్ ఉదయమే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి పుష్పాలతో అలంక రణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరెడ్డి, సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక క్యూ ఏర్పాటు చేశారు.

తహసీల్దార్‌కు వినతి

కలికిరి: కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసీల్దారు మహేశ్వరిబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మం డలానికి చెందిన కౌలు రైతులు చుట్టుపక్కల మండలాల్లో కౌలుకు తీసుకుని బొప్పాయి, టమాటా సాగు చేయడం జరిగిందని, అయితే వీరికి విత్తనాలు, నారు నాసిరకంతో తీవ్రంగా నష్టపోయారన్నారు.

కోల్‌కతా ఘటనపై వైద్యుల నిరసన

- మిమ్మల్ని బతికించేందుకు మమ్మల్ని బతకనివ్వండి
- ఐఎంఏ ఆధ్వర్యంలో ప్లకార్డులతో వైద్యుల ఆందోళన
- దోషులను శిక్షించి, మహిళా వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్



మదనపల్లె: సబ్ కలెక్టర్‌కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందిస్తున్న వైద్యులు, పీలేరులో డాక్టర్లు, వైద్య సిబ్బంది నిరసన

మదనపల్లె : కోల్‌కతా జూనియర్ డాక్టర్ అత్యా చారం ఘటన అమానుషమని, మిమ్మల్ని బతికించేం దుకు మమ్మల్ని బతకనివ్వండంటూ పట్టణంలోని వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిరసన తెలిపారు. శనివారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులంతా సమావేశమై కోల్‌కతా ఘట నపై నిరసన తెలిపారు. 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేయాలని నిర్ణయించారు. సమావేశా నికి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు మద్దతు తెలి పారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదే రి, బెంగళూరు బస్టాండ్‌లో మానవహారం నిర్వహిం చారు. వి వాంట్ జస్టిస్. సేవ్ అజ్ టు సేవ్ యూ అం టూ నినాదాలు చేస్తూ సబ్ కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైద్యుల నిరసన ర్యాలీకి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, మాజీ నాయ కులు గుజ్జుల ఈశ్వరయ్య, రైతుసంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు రామానాయుడు, విద్యార్థి సంఘ నాయ కులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆగస్టు 9న పశ్చిమబెంగాల్ కోల్‌క తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో పీజీ వైద్యవిద్యార్థిని డ్యూటీలో ఉన్న సమయంలో కొం తమంది ఆగంతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి పాశవికంగా హత్య చేయడం యావత్‌దే శాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఘటనలో దోషులందరినీ కఠినంగా శిక్షించాలని కోరారు. సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ని కలిసి వైద్యులు ఎదుర్కొం టున్న సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో ఐఎంఏ మదనపల్లె బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్.ఎల్. వెంకటరమణారెడ్డి, సెక్రటరీ డాక్టర్.పీ.వి.ప్రశాంత్ గుప్తా, ట్రెజరర్ ఆనందకుమార్ మిట్టపల్లె తదిత రులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

పశ్చిమ బెంగాల్ కోల్‌కతా ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ పై సామూహిక అత్యా చారం చేసి, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించా లి. ఈ సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక టమోటా మార్కెట్ యార్డు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

నలుపు దుస్తులతో వైద్యసిబ్బంది నిరసన

పీలేరు రూరల్ : కోలకత్తా పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యకు నిరసనగా స్థానిక ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శనివారం వైద్యులు, వైద్య సిబ్బంది నల్ల దుస్తులతో నిరసన తెలిపారు. అనం తరం నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ, మాన వహారం నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో వైద్య విద్యార్థినికి నివా ళులర్పించారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పవన్‌కుమార్, కోశాధికారి డాక్టర్ ఈశ్వర సురేంద్ర మాట్లాడుతూ వైద్య సిబ్బంది రక్షణ కేంద్ర, రాష్ట్ర ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

తంబళ్లపల్లె: కోల్‌కత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తూ స్థానిక సీహెచ్‌సి వైద్య సిబ్బంది శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రిలో ఓపీ సేవలు బహి ష్కరించి స్థానిక ఆస్పత్రి నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ చేసి నినాదాలు చేశారు. కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామయ్య, వైద్యులు విక్రాంత్‌రెడ్డి, అమరసింహరాజు, హెడ్ నర్సు గ్లోరీ, సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ల ధర్నా

వాల్మీకిపురం: కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటనకు నిరసనగా శనివారం జూని యర్ డాక్టర్లు ధర్నా చేశారు. స్థానిక ప్రభుత్వాసు పత్రి వద్ద వైద్యులు విధులు బహిష్కరించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్యులపై దాడులను అరికట్టాలని, కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారంపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమం లో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో మౌన ప్రదర్శన

బి.కొత్తకోట: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని హత్యా చార ఘటన, ఆ తర్వాత ఆస్పత్రిపై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం బి.కొత్తకోటలో స్థానిక సామా జిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పెద్దతి ప్పసముద్రం పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, వైద్యులు ఆరీ ఫుల్లా, హసీనాబేగం మాట్లాడుతూ ప్రాణంపోసే వైద్యులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిమ్మనపల్లె వైద్య సిబ్బంది నిరసన

నిమ్మనపల్లె : పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా ఆర్ జి కేర్ ప్రభుత్వబోధనాసుపత్రి వైద్యురాలిపై జరి గిన అత్యాచారం, హత్య కేసులో నిందితులను కఠి నంగా శిక్షించి, బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ, స్థానిక పి.హెచ్.సి వైద్యురాలు ప్రత్యూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శన చేశారు. శనివారం నిమ్మనపల్లెలోని ప్రధాన వీధు లలో మహిళ వైద్యురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీచేపట్టారు. ఆస్పత్రి ఎదుట ప్లకార్డులు చేతపట్టి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసన

పెద్దతిప్పసముద్రం: కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుప త్రిలో దుండగుల దాడి, జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం, రెండు రోజుల క్రితం తమిళ నాడులోని కోయంబత్తూర్ వైద్య కళాశాలలో మహిళా వైద్యురాలిపై అత్యాచార యత్నం ఘటన లపై డాక్టర్లు మండి పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానికంగా ఉండే షిఫా క్లినిక్ ఎదుట బీయూఎంఎస్ మహిళా డాక్టర్ అస్రాఖాన్, డాక్టర్లు శ్రీనివాసులు, నాగరాజులు క్లినిక్‌లను మూసేసి నిర సన వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన నిందిలను కఠినంగా శిక్షించాలని డిమాం డ్ చేశారు.




ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన, బి.కొత్తకోటలో వైద్యులు, సిబ్బంది మౌనప్రదర్శన , వాల్మీకిపురం: నిరసన తెలుపుతున్న డాక్టర్లు, సిబ్బంది

ఆరోగ్య సిబ్బందికి రక్షణ కల్పించాలి

కేవీపల్లె : ఆరోగ్య సిబ్బందికి రక్షణ కల్పించాలని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ అన్నారు. శనివారం మండలంలోని గర్నిమిట్టలో వైద్య ఆరోగ్య సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోల్‌క త్తాలో వైద్య విద్యార్థినిని దారుణ హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. వైద్య సిబ్బందికి రక్షణకు ప్రభుత్వం సరైన రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. కోల్‌కత్తా నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల కమిటీ ఎన్నికల్లో ఉత్కంఠ

– రెండు పాఠశాలల్లో మళ్లీ వాయిదా

పెద్దమండ్యం: మండలంలో పాఠశాల కమిటీల ఎన్నిక వాయిదా పడిన పాఠశాలల్లో శనివారం నిర్వ హించిన ఎన్నికల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. మం డలంలోని యల్లంవారిపల్లె, కలిచెర్ల ఉన్నత పాఠశా లలు, మోడల్ పాఠశాలలో కమిటీ ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ పాఠశా లల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మోడల్ పాఠశాల, యల్లంవారి పల్లె ఉన్నత పాఠశాలల్లో కమిటీ ఎన్నికల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. కొన్ని తరగతుల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సంఖ్య తక్కువగా ఉందని అధికా రులు వేసి చూసే పరిస్థితి ఏర్పడింది. దీంతో యల్లంవారిపల్లె, కలిచెర్ల ఉన్నత పాఠశాలల్లో కమిటీ ఎన్నిక వాయిదా పడింది. కలిచెర్ల తెలుగు ఉన్నత పాఠశాలలో కమిటీ ఎన్నిక సజావుగా జరి గింది. పాఠశాల కమిటీ చైర్మన్‌గా గిరిజాపతి, వైస్ చైర్మన్‌గా స్వర్ణలతలను ఎన్నుకొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా కె.రమేష్‌నాయుడు

కలకడ : స్థానిక ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా మండ లంలోని రాతిగుంటపల్లె గ్రామానికి చెందిన కె.రమే ష్‌నాయుడును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మలంషావల్లి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల హాజరు కోరం లేక వాయిదాపడిన పాఠశాల ఎన్నికను శనివారం స్థానిక పాఠశాలలో ఎంఈఓ మునీంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల వైస్ చైర్‌పర్సన్‌గా కలకడకు చెందిన ఎన్.రిజ్వానఅ క్బర్‌ను, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఫ్రీ హోల్డ్ భూముల రికార్డులు పరిశీలన


తహసీల్దారు కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మేఘస్వరూప్

కలికిరి: ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించిన రికా ర్డులను మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ శని వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో 1.23 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ లిస్టులో ఉన్నాయని, మదనపల్లి డివిజన్ పరిధిలో 48 వేల ఎకరాలు ఫ్రీహోల్డ్ లిస్టులో ఉండగా వీటిలో ఇప్పటి వరకు 22వేల ఎకరాల రికార్డుల పరిశీలన పూర్తి అయింద న్నారు. ఇప్పటి వరకు 9800 ఎకరాలు రికార్డులు తప్పుల తడకగా జరిగినట్లు గుర్తించామన్నారు. ఫ్రీహోల్డ్ లిస్ట్ ఉన్న భూములో డివిజన్ పరిధిలో 15 వందల ఎకరాలు క్రయ విక్రయాలు జరిగినట్లు గుర్తించామన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం 6కాలం డేటాను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్రీహెల్డ్ భూముల రికార్డుల వెరిఫికేషన్, గతంలో సుమోటోగా స్వీకరించిన కులధృవీకరణ దరఖా స్తుల రీ వెరిఫికేషన్‌కు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవ హరించిన మండలంలోని ముగ్గురు వీఆర్‌ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని తహసీల్దారు మహేశ్వరి బాయిని ఆదేశించారు. గుట్టపాళెం విఆర్‌ఓ కదిరప్ప, పత్తేగడ విఆర్‌ఓ సుధాకర, మర్రి కుంటపల్లి విఆర్‌ఓ క్రిష్ణప్పలకు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అమూల్ డెయిరీని కొనసాగించాలని ధర్నా


చిప్పిలిలోని అమూల్ డెయిరీ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో పాడిరైతుల ధర్నా

మదనపల్లె : ప్రైవేట్ డెయిరీల దోపిడీని అరికట్టి, పాడిరైతులకు అండగా నిలుస్తున్న అమూల్ డెయిరీని యథావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్ర దేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు రామానాయుడు డిమాండ్ చేశారు. చిప్పిలి సమీపంలోని అమూల్ డెయిరీ ఎదుట శని వారం పాడిరైతులతో కలిసి డెయిరీని కొనసాగిం చాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో...సచివాలయ, పశుసంవర్ధకశాఖ, వెలుగు మహిళాసంఘాలు, వలంటీర్ల ఆధ్వర్యంలో గ్రామగ్రామాన పాలసేక రణ జరిపి అమూల్ డెయిరీ బలోపేతానికి కృషి చేశారన్నారు. అమూల్ డెయిరీ రాకతో ప్రైవేట్ డెయిరీల దోపిడీ నుంచి పాడిరైతులకు మేలు జరగ డమే కాకుండా నాణ్యమైన ఫీడ్, సమయానికి బిల్లులు, అధిక ధరలు పొందారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమూల్ డెయిరీని సమస్యల్లో నెట్టుతోం దన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అంగన్ వాడీ సెంటర్లకు అమూల్ డెయిరీ నుంచి పాలు కొనుగోలు చేసి సరఫరా చేసేవారని, టీడీపీ ప్రభుత్వం కొనుగోళ్లు నిలిపివేసిందన్నారు. దీంతో అమూల్ డెయిరీలో సేల్ పడిపోవడంతో, యాజమాన్యం పాడిరైతులకు రేట్లు తగ్గించడంతో పాటు సేకరణ తగ్గించేసిందన్నారు. రైతులకు మం చి రేట్లు ఇస్తున్న అమూల్ డెయిరీని దెబ్బతీసి, అన్యాయం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కృష్ణప్ప, సాంబ, సీపీఐ చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి బండిచల పతి, మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి కే.మురళీ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ అసెంబ్లీని విజయవంతం చేయండి

మదనపల్లె : బీసీ కులగణన అంశంపై ఆగస్టు 20న విజయవాడలోని శ్రీపాదహోటల్‌లో బహుజనస మాజ్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ అసెంబ్లీ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతంకుమార్ కోరారు. శనివారం మదనపల్లె బీఎస్పీ కార్యాలయంలో బీసీ అసెంబ్లీకి సంబంధిం చిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా బీసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలోని రాజకీయపార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్ సీపీ, టీడీపీలు కేవలం బీసీలను ఓట్ల యంత్రాలుగా చూస్తున్నాయన్నారు. విజయవా డలో జరగబోవు బీసీ కులగణన అంశంపై బీసీ అసెంబ్లీ – రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ కుల సంఘ నాయకులు బీసీ నాయకులు బీసీ సంఘాలు బీసీ మేధావులు మరియు ప్రజాస్వామికవాదులు అందరూ రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీని వాసులు, రజక సంఘం నాయకులు శివ, ఈడిగ గౌడ్ సంఘం నాయకులు ప్రసాద్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అరుణ్, మేదర సంఘం నాయకులు అర్జున్, వడ్డెర సంఘం నాయకులు ప్రసాద్, తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు రవితేజ పాల్గొన్నారు.

యోగా, ధ్యానంతో రోగాలు దూరం

బ్రహ్మకుమార్ శాంత కృష్ణ

కురబలకోట: యోగా, ధ్యానం మానవాళికి గొప్ప వరమని, వీటితో నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చని బ్రహ్మకుమారీస్ అంతర్జాతీయ ప్రధాన కార్యాలయ మోటివేటర్ బ్రహ్మకుమార్ శాంత కృష్ణ పేర్కొ న్నారు. శనివారం అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థులకు ధ్యానం, యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యోగా, ధ్యానం అంటే శక్తి, చైతన్యమన్నారు. పెద్దల కాలంలో వీటిని అనుసరిం చి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించార న్నారు. ఇప్పటి తరం వాటికి దూరమై క్రమేణా రోగాల బారిన పడ్డారన్నారు. యోగా, ధ్యానం సాధన చేస్తే జీవితంలో ఆసుపత్రి మెట్లు ఎక్కే అవ సరం ఉండదన్నారు. పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యం సమకూరుతుందన్నారు. రోగాలు దూరం అవుతాయన్నారు. రోజూ గంట పాటు సాధన చేస్తే మానసిక ప్రశాంతత ఆపై శారీరక దృఢత్వం ఉం టుందన్నారు యోగాను అలవాటుగా చేసుకుని జీవి తాన్ని ఉన్నతంగా మలచుకోవాలన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

మదనపల్లె : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ చాంద్ బాషా తెలిపారు. శుక్రవారం రాత్రి పుం గనూరు రోడ్డులో తనిఖీలు చేస్తుండగా బండ కింద పల్లి నుంచి వడ్డీ పల్లెకు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని డ్రైవర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకు న్నామన్నారు. అదేవిధంగా శనివారం చంద్ర కాలనీ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ కు నిబంధనలకు విరుద్ధం గా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్వాధీనం చేసుకుని డ్రైవర్ లక్ష్మయ్యను అదుపు లోకి తీసుకున్నామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లను రెవిన్యూ కార్యాలయంలో తాహసీల్దార్ ఖాజాబీకి అప్పగించి నట్లు చెప్పారు.

తరిగొండ ఆలయంలో పూజలు

గుర్రంకొండ: మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ వారి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివా ర్లకు విశేషమైన ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాసం రెండవ శనివారం కావడంతో వేకువజా మునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమరి ్పంచారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈసందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారిని సేవించుకొన్నారు.

కలుపు నివారణపై అవగాహన

కలికిరి: కలుపు నివారణపై కలికిరి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కేవీకే ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోముశేఖర్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రధానంగా విస్తరించిన వయ్యారిభామ కలగజేసే నష్టాలు, వాటి నివారణ పద్ధతులపై అవగాహన అవ సమని, ఇది దేశంలోకి ఆమెరికా నుంచి దిగుమతి చేసుకున్న గోధుమల దిగుమతి ద్వారా వచ్చిందని, పంటలకు నష్టంతో పాటు మనుషులకు చర్మ, ఊపి రితిత్తుల వ్యాధులను కలుగజేస్తుందన్నారు. వీటి నివారణకు ఇవి పూతదశలో ఉన్నప్పుడే పీకేసి కాల్చి వేయాలన్నారు. జైగోగ్రామబైకొలరేట అనే పురు గులను వదిల జీవియంత్రణ పద్ధి ద్వారా కూడా నివారిచవచ్చని విద్యార్థులకు తెలిపారు.

ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు

మదనపల్లె సిటీ: చదువులో రాణిస్తేనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఎం.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత ఏడాది తొమ్మిద తరగతి పరీక్షలలో రాణిం చిన విద్యార్థులకు నగదు పుర స్కారాలు అందజేశారు. జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ని, తమ కుటుంబ సభ్యురాలైన కోసూరు నళిని స్మారక అవార్డులను చదువులో రాణించిన ప్రతిభావంతు లకు అందజేయడం జరిగిందన్నారు. గత ఏడాదిమంచి మార్కులు సాధిం చిన విద్యార్థులు జకియా, రోహిత్‌కు మార్, షబాన, దీక్షిత్‌సాయిలకు ఒకొ క్కక్కరికి రూ.5000 నగదు,జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, రాత సామగ్రి, లైబ్రరీ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

సేవాగుణం అలవర్చుకోవాలి

– మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చు కోవాలని మాజీ పీలేరు ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి అన్నారు. శనివారం మొర్రంరెడ్డిగారి మొర్రం రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక సాయి నారాయణ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధు లకు, వికలాంగులకు, అనాథలకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ సాయి నారాయణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లి, పుట్టిన రోజులు జరుపు కునే వారు సాయి నారాయణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో జరుపుకుని, ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం, సాయంత్రం బ్రెడ్లు, పాలు అందించడం వలన ఎంతో మంది ఆకలి తీరుతుందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. నిరుపేద లకు సేవ చేయడంలో అందరూ ముందుండాల న్నారు. తోటి వారికి సాయం చేయడం ద్వారా జీవితానికి తగిన సార్థకత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి, నీరజమ్మ, సాగుబడి ఆనంద రెడ్డి, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రమాదం అల్లుకుపోతోంది



పీలేరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి రక్షణ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ఎస్వీ డీలక్స్, అజంతా టాకీస్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌పార్మర్ల చుట్టూ గడ్డి తీగలు అల్లుకుని ప్రమాద కరంగా ఉన్నాయి. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి రక్షణ లేకుండా చేతి కందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ట్రాన్స్ కో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకో వాలని పట్టణవాసులు కోరుతున్నారు. – పీలేరు

బ్రహ్మకమలాలు వికసించాయి



గుర్రంకొండలోని రమణ అనే వ్యక్తి ఇంట్లో శని వారం బ్రహ్మకమలాలు వికసించాయి. ఏడాది కొకమారు వికసించే పుష్పాలుగా వీటికి పేరు ఉంది. సాధారణంగా ఒక చెట్టుకు రెండు నుంచి ఆరు వరకు పుష్పాలు పూస్తాయి. అయితే ఒక చెట్టుకు అత్యధికంగా నలభై వరకు పుష్పాలు వికసించడం విశేషం. వీటిని ఆసక్తిగా ప్రజలు వీక్షించడం గమనార్హం.

–గుర్రంకొండ